**శ్రీ రమణ జ్యోతి** — **Sri Ramana Jyothi**

ఆగష్టు 2020 — August 2020

ఈ సంచికలో ... — IN THIS ISSUE ...

1. **డా॥ కే.యస్. గారి 73వ ప్రవచనం** — డా॥ వి. రామదాస్ మూర్తి 3
2. **శ్రీ భగవాన్ సేవలో** — జి. శ్రీహరిరావు 10
3. **వ్యర్థ ప్రేలాపన** — డా॥ వి. రామదాస్ మూర్తి 18
4. **శ్రీరమణమహర్షి సూక్తులు** — కమలాకర వేంకటరావు 25
5. Practising what we Preach — Dr.K. Subrahmanian 30
6. Kavyakantha's Chatvarimsat — V. Krithivasan 41
7. The Human dimension Of Bhagavan Sri Ramana Maharshi — G. SriHari Rao 45

### Events in Sri Ramana Kendram in August 2020

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 8th August (Every 2nd Saturday of the month) Uma Sahasram recitation from 12.00 noon - 5.00 p.m.
3. 16th August- Punarvasu Satsang - 6.00 - 7.00 p.m.

(Devotees may please note that due to Social distancing, satsangs are being held online. For details please contact Kendram Office)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# ఎవరికి ఎవరు స్వంతం?

డా॥ కే.యస్. గారి 73వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

అందరమూ ఇది 'నా' పుస్తకం, ఈమె 'నా' భార్యా, ఇతడు 'నా' భర్త, ఇతడు 'నా' కొడుకు ఇలా అంటూ వుంటాము. వీటి అర్థం, భావం యథార్థంగా ఏమిటి? అన్ని భాషల్లోను ఇది వాడుకలో వుంది. అలాగ అనడం అలవాటు అయింది గనుక దాని గూఢార్థం ఏమిటో పట్టించుకోము. కాని ఈ విషయం గురించి లోతుగా ఆలోచిస్తే ఈ భావన ఎంత అబద్ధమైనదో తెలిసి ఆశ్చర్యం వేస్తుంది. ఉదాహరణకు ఇతను నా కొడుకు అన్నప్పుడు ఒక కలం లేదా పెన్సిల్ లాగ అతను నా స్వంతమా? పెన్సిల్‌ను మరెవరో దొంగిలించినప్పుడు అది మరెవరిదో అవుతుంది. నేను ఫలానా వ్యక్తికి సంబంధించిన దాన్ని, నన్ను తీసుకెళ్ళకు, అని పెన్సిల్ చెప్పదు. అది జడపదార్థం, ప్రాణం లేనిది, ఒకరి నుండి ఒకరికి మారుతూ పోవచ్చు.

## అనుబంధం మాత్రమే

అసాధారణమైన సంగతి ఏమిటంటే, మానవ సంబంధాల విషయంలో కూడ, మనకు ఏ వ్యక్తీ స్వంతం కారు. నా భార్య అన్నప్పుడు నాకు, ఆ స్త్రీకి ఒక ప్రత్యేక బంధుత్వం లేదా 'చుట్టరికం' వుందని అర్థం. ఇదే భర్త, పిల్లల విషయంలో కూడ వర్తిస్తుంది. ఎవరినీ స్వంతం అనడానికి వీలు లేదు. మనం అంగీకరించడానికి

తటపటాయిస్తాము గాని, ఖచ్చితంగా చెప్పాలంటే, ఎవరికీ, మరొక వ్యక్తి మీద అధికారం లేదు. కాని మనకు అదుపు వుందని భావిస్తాము. ఆ కారణంగా చాలా తరచుగా దుఃఖిస్తుంటాము. మన పిల్లలకు మనం స్వంతదారులం కాము, వాళ్ళు మన ద్వారా జన్మించిన వాళ్ళు మాత్రమే. వాళ్ళుగా వాళ్ళు స్వతహాగా వేరే వ్యక్తులు. ఒక కారణంతో మనతో అనుబంధం ఏర్పడినందువల్ల వాళ్ళపై మనకు అధికారం వున్నట్లు కాదు. అందుకే ఎవరూ మనకు స్వంతం అనడానికి లేదు, ఎవరిపైనా మనకు అదుపు లేదు కూడ.

మనం జీవించినంత కాలం, ఇతరులను మన అధీనంలో వుంచుకోవాలని ప్రయత్నిస్తుంటాము, ఘోరంగా ఓడిపోతాము. ఆ ప్రయత్నంలో ఎన్నో పద్ధతులను ప్రయోగించి చూస్తాము. మొదటి నుండి అది ఫలించదేమోనని ఒక ప్రక్క భయపడుతూనే వుంటాం. దాంతో ఒత్తిడి మొదలౌతుంది. అప్పుడు అసలు నా సంగతి ఏమిటి?

## 'నా' మీద అదుపు వుందా?

'నా' అంటే ప్రత్యేక ఉనికి గలిగి వున్న 'నేను'. అంటే నా శరీరం. అది మనకు ఇవ్వబడినది గనుక మనం దాని 'స్వంతదారు' అని చెప్పడానికి వీలులేదు. మన శరీరం మీద మన అదుపు లేదు. ఎవరైన నన్ను తాకినప్పుడు, నా శరీరాన్ని తాకకు అని చెప్పగలం. అంటే నాకు ఒక శరీరం వుంది, అది నాకు చెందినది, దానిని తాకవద్దని అర్థం. అది సబబే. అలాగ జాగ్రత్తగా పరిశీలిస్తూ పోతే, నా నాలుక ఏదో కావాలి అంటుంది. దాన్ని తేవడం కష్టం. కాని



నేను ఎంతో ప్రయత్నిస్తాను. నా చేతులు, నా కాళ్ళ విషయం కూడ అంతే. మొత్తం మీద నా శరీరం మీద నాకే అధికారం లేదు. మరేదో మన శరీరాన్ని అదుపు చేస్తోంది. నా మనసు మీదా నాకు అదుపు లేదు. అలాగ మన శరీరం, మనసు వాంఛించినట్లు మనం ఎన్నో పనులు చేస్తుంటాం. అలా ఆలోచన సాగితే, నా మీద నాకే అధికారం లేనప్పుడు ఇతరులను ఎలా అదుపు చేయగలమని తెలియవస్తుంది. ఇప్పుడు ఒకరంటే ఇష్టం, కొన్ని క్షణాల తరువాత అతనంటే పడదు. మన ఇష్టా ఇష్టాలన్నవి స్థిరంగా వుండవు. ఇందులో శాశ్వతత్వమంటూ వుండదు.

ప్రతి ఒక్కరికి, ఏదో 'పొందాలి' అన్న కోరిక వుంటుంది - అది పేరు ప్రఖ్యాతులు, ధనం లేదా ఎవరో వ్యక్తి - ఇలా ఏవైనా కావచ్చు. అలాగ పొందడానికి మార్గమేమైనా వుందా? లేదు. ఇక్కడ ఒక విపరీతమైన విషయమేమంటే ఇవేవీ లేని వారిని, అన్నిటినీ వదిలేసిన వారిని, వీటిని కలిగి వున్న వారికంటే ఎక్కువగా మెచ్చుకుంటాము. పూజ్యభావంతో చూస్తాము కూడ. కారణం వాళ్ళ దగ్గర మనకు శాంతి లభిస్తుంది. తమకు ఏవీ లేనప్పటికీ, అలాంటి వాళ్ళు ఏమీ వాంఛించరు. ఏదో ఒకటి కావాలని కోరుతూ మన దగ్గరకు వచ్చే వాళ్ళకు, కావలసినవి ఇస్తూ వుంటే, వాళ్ళు తరచు అదే పని మీద వస్తూ వుంటే, చిరాకు అనిపిస్తుంది. అసలు ఏదైనా కావాలని కోరడం ద్వారా మనకు సుఖం అనిపిస్తుందా? పూర్తి తృప్తి, ఆనందం అన్నవి కొంత లభించినప్పటికీ, తరువాత అవి మిగలవు..

## భగవంతుడు సర్వ వ్యాపకుడు

"నేను గీత, ఉపనిషత్తులు, ఇలాంటివి చదువుకున్నవన్ని మరచిపోయినప్పటికీ బాధ లేదు, కాని ఒక్క శ్లోకం మాత్రం గుర్తుంచుకోగలిగితే, నా శేష జీవితానికి అది చాలు" అని గాంధీజీ అనేవారు. ఆ శ్లోకం ఈశావాస్యోపనిషత్తులోని మొదటి శ్లోకం.

"ఈశావాస్యం ఇదమ్ సర్వమ్ యత్కిఇంచ్చత్ జగతామ్ జడమ్
తేన త్యక్తేన భుఞ్జీతామాగృధః కస్యస్విద్ధనమ్ ॥"

వినడానికి తేలికైనదేననిపించినప్పటికి, ఈ శ్లోకం యొక్క భావార్థం గంభీరమైనది. ప్రసంగించిన విషయం చర్చతో కాదు, అనుభవంతో మాత్రమే తెలియవచ్చేది. ఈశావాస్తోపనిషత్తు, ఈ విశ్వం లోని సమస్తమూ, ప్రతి ఒక్క కణంలోను దేవుడు వ్యాపించి వున్నాడంటుంది. "తేన త్యక్తేన...' త్యాగం ద్వారా ఈ విశ్వాన్ని ఆనందంగా అనుభవించ వచ్చు. ఇతరుల ధన, సంపదలను ఆశించవద్దు అని బోధిస్తుంది.

భగవాన్ కూడ అదే విషయాన్ని నొక్కి చెప్పేవారు. ఈ విశ్వంలో జీవం లేనిది ఏదీ లేదు. పంచభూతాలను, వాటితో బాటు, (జీవుడు) ఆత్మ, సూర్య, చంద్రులను (మొత్తం ఎనిమిది) దేవునిగా భావించి పూజించాలి. - అష్టమూర్తి భృద్దేవ పూజనం - దైవకృపతో అలాగ చూస్తే, నీతో బాటు ప్రతి ఒకటీ దేవుడే. అప్పుడు దానిలోని చమత్కారం గమనిస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఈ విశ్వంలో ప్రతి వస్తువును పూజించమని, నేను కూడ దేవుడినని భావిస్తే, ఏ రకమైన



పూజ వుండదు, పూజ చేసే వ్యక్తి, పూజింపబడేది కూడ ఏదీ వుండదు.

## వ్యక్తి భావన చెల్లుతుందా?

'తేన త్యక్తేన.... త్యాగం ద్వారా విశ్వాన్ని ఆనందంగా అనుభవించవచ్చు. ఇతరుల ధనాన్ని ఆశించవద్దు. ఈ విశ్వంలో ప్రతి వస్తువులో భగవంతుడు వ్యాపించి వున్నాడు. అన్నిటిలో 'దైవ లక్షణం' వుండడం మాత్రమే కాదు. వాటిలో మొత్తం దేవుడే నిండి వున్నాడు. ఇక అలాంటప్పుడు నా 'స్వంతం' అనడానికి ఏమైనా వుందా? నేను మేధోపరంగానూ, భావోద్రేకపరంగాను అన్నిటా భగవంతుడున్నాడని నమ్మినప్పుడు, 'స్వంతం' అన్నది అంటూ వుండదగినది ఏదీ లేదని తేలిపోతుంది. ఇప్పుడు నన్ను నేను ఒక వ్యక్తిగా భావించడం అవుతుందా? 'వేరు' అనడానికి వీలు లేదు. నేను భగవంతునితో నిండి వున్నాను, మరి వేరుగా భావించడం కుదరదు. ఇక ఈ ప్రపంచంలో వ్యవహారం ఎలా నడపాలి? ఈ ప్రపంచంలో జ్ఞానులు కూడ వున్నారు. కాని భేదమేమిటి? నాకు సాధారణ స్థాయిలో స్వంతం అంటూ ఏదంటే ప్రతిదీ ఇంకెవ్వరిదో అన్న గ్రహింపు, అంతే. ఉదాహరణకు, ఎవరో వచ్చి నాకు ఒక మామిడి పండు ఇస్తారు. దాన్ని తీసుకుని తిని ఆనందపడతాము. దీనిలో 'స్వంతం' అన్న విషయం తలెత్తదు. ఆ ఆనందం పూర్తిగా వుంటుంది.

అలాగే ఒక పని చేయాల్సి వచ్చినప్పుడు దానిపై మొత్తం ధ్యాస

వుంచి జయాపజయాలను గురించిన ఆలోచన లేకుండ చేస్తే బాధ లేదు. కాని ప్రస్తుతం అలాగ కాదు. అందుకే, విజయవంత మవుతుందా లేదా అన్న సందేహాలతో ఏదో ఊహించుకుని ముందే భయం, దుఃఖాలను అనుభవిస్తాము. అది లేనప్పుడు ప్రతి పనిని ఆనందంగా చేయగలుగుతాము. ఫలితాలను మనం ప్రభావితం చేయలేమన్న భావన కలిగి వుంటే, మనం ఈ ప్రపంచాన్ని ఆనందంగా అనుభవించగలం. అలాంటి భావన భగవంతుని కృప వలన మాత్రమే ఏర్పడుతుంది.

**కోరికలు, ఆలోచనలే అశాంతికి కారణం**

మామిడి పండు ఉదాహరణను మరికొంత విశ్లేషించి చూశామనుకోండి. నాకు మామిడి పండును ఎవరో ఇచ్చారు. దాన్ని ఇష్టంగానే తింటూ, పండును ఎక్కడ నుండి తెచ్చారు? మీకు తోట వుందా? ఇలా ఇంకా కావాలి అన్న అభిప్రాయం వెలిబుచ్చ వచ్చు. లేదా డబ్బు వుంటే నేను మరిన్ని కొనేవాడిని కదా అని లోలోన అనుకోవచ్చు. మరొక క్షణంలో ఇది తింటున్నానే, నా ఒంటికి పడుతుందా అన్న అనుమానం రావచ్చు. మొత్తం ఆ వస్తువు పై అభిప్రాయాన్ని లేదా అపోహలను పెంచుకోవచ్చు. అలాంటివి ఏవి తలెత్తినా, ఆ పండును తిన్న సంతోషం సంపూర్తిగా వుండదు. ఎందుకంటే మనసు మరేవో విషయాల మీద పోతుంది. ఇక్కడ ఉపనిషత్తులో తెలిపిన సంగతులు వర్తిస్తాయి. ఏవీ నా స్వంతం కావు. కేవలం నా ద్వారా వచ్చి పోతుండవచ్చు. వేటి మీదా నా అదుపు లేదు, ఉండదు కూడ జ్ఞానులు కూడ ఈ ప్రపంచంలో



వున్నారు. వారు ఈ విషయాన్ని నిరంతరం ధ్యాసలో వుంచు కుంటారు. అందుకే వారు శాంతంగా నిత్యతృప్తులుగా వుంటారు. ఎక్కడ ఏ కోరికా లేదో అక్కడ అలజడి వుండదు. అసలు కోరుకునే వాడంటూ ఎవరూ వుండరు. అప్పుడు శుద్ధ చైతన్యమూ, పరమానందమూ వుంటాయి. ఆ స్థితికి చేరినప్పుడు అంతటా సంపూర్ణ సంతోషమే అగుపడుతుంది. అప్పటి నుండి 'ఇతరులు' అంటూ ఎవ్వరూ వుండరు.

నిత్యజీవితంలో మానసికంగా దేనితోటి అనుబంధం పెట్టు కోకుండా, భౌతికంగా మనం చేయాల్సిన కర్మలనన్నింటినీ నెరవేరుస్తూ పోతే, నేను కర్త అన్న భావం పూర్తిగా తొలగిపోతుంది. ఏదీ నేను చేయడం లేదు అన్న ఇంగితం కలుగుతుంది. ఒక ఉన్నత శక్తి మన ద్వారా పనిచేయిస్తోందన్నది ఎఱుకలో వుంచుకుని జీవిస్తే, సాధారణులం మనం కూడ ఈ ప్రపంచాన్ని ఆనందంగా అనుభవించగలము.

**ఉన్నది నలుబది: 39వ శ్లోకము**

"నేను బద్ధుడను" అనుకొనేంతవరకే బంధం, ముక్తి మొదలైన చింతలు ఉండును. 'బద్ధుడు ఎవడు?' అని తనను తాను చూడగా, సిద్ధమై మరియు నిత్యముక్తుడైన తన నుండి 'బంధం' అనే చింత అంతమొందగా, 'ముక్తి చింత' నిలువగలదా?

# శ్రీ భగవాన్ సేవలో

- జి. శ్రీహరిరావు

3. ఇంతకు ముందు నేను తెలియపరచినట్లుగా, సర్వాధికారికి సహాయకుడుగా వుంటున్న మౌని శ్రీనివాసరావు దగ్గర ఆశ్రమ బీరువాల తాళాలన్నీ వుండేవి. ఆయన తాను సర్వాధికారి కార్యదర్శినని చెప్పుకొనేవాడు. ఒకరోజు ఆశ్రమం నుండి అనేక వ్రాతప్రతులనూ, ఛాయాచిత్రాల నెగెటివ్‌లనూ, రీళ్ళనూ తీసుకుపోయి ఆశ్రమం బయట ఎక్కడో దాచేసాడు. తాను నివసించే పాతహాలు పక్కన వున్న గుడిసెను తగలబెట్టి పారిపోయాడు. మంటలు ఇతర చోట్లకు పాకకుండా అగ్నిమాపక దళాన్ని పిలిచి వాటిని ఆర్పించివేసాం.

మౌని దొంగలించిన వస్తువులను పోలీసులు పట్టుకోగలిగారు. ఆశ్రమం ఆయనమీద వుంచిన నమ్మకానికి భంగం కలిగించినందుకూ, ఆస్తులను తగలబెట్టినందుకూ ఆయనపై కేసు పెట్టి, కారాగారంలో పెట్టారు. కోర్టులో కేసు పెట్టారు. కానీ, మద్రాసు ప్రభుత్వంలో ఆయనకు తెలిసిన ఒక అధికారి సహాయంతో నామీద తప్పుడు కేసు పెట్టించారు. దీని ఫలితంగా పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆశ్రమానికి వాకబుకోసం వచ్చారు. విషయాలన్నీ ఆయనకు విశదీకరించబడ్డాయి. తిరువణ్ణామలై సబ్‌జడ్జిగారు మౌనికి మూడు నెలల కారాగార శిక్ష విధించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు తన సొంతమంటూ వాదించి, మౌని పెద్ద కోర్టులో మళ్ళీ ఆర్జీ వేసుకున్నారు. పెద్ద కోర్టు కూడా ఆశ్రమానికి అనుకూలంగా తీర్పు



ఇవ్వడం వలన, దొంగిలింపబడిన వస్తువులన్నీ మళ్ళీ ఆశ్రమానికి తిరిగి ఇవ్వబడ్డాయి.

అయితే మౌని శ్రీనివాసరావు అంత తేలికగా వదిలిపెట్టే మనిషి కాదు. ఊళ్ళోవారిని కొంతమందిని ఉసిగొలిపి ఆశ్రమం మీద ఇంకో కొత్త కేసు వేయించారు. శ్రీరమణాశ్రమమూ, శ్రీమాతృభూతేశ్వరాలయమూ, ఒక ప్రైవేటు సంస్థ యాజమాన్యంలోగాక మద్రాస్ ప్రభుత్వపు అధికారంలోకి తేవాలని వాదన.

ఈ విషయానికి సంబంధించిన జాయింట్ కమీషనర్‌గారు తిరువణ్ణామలైలో వారి ప్రభుత్వ సంబంధిత కార్యాలయంలో 1953 జనవరి 3వ తారీఖున విచారణ జరుపుతామని ఉత్తర్వు వేసారు. శ్రీభగవాన్ సోదరి, నా మేనత్తగారైన అలమేలుగారు ఆ రోజు ఉదయం 8.30 గంటలకు పరమపదించారు. అంత్యక్రియలు నేను చేయవలసి వచ్చింది. ఆశ్రమానికి చెందిన ఇతర సాక్షులు మేజర్ చాడ్విక్కుగారూ, డా. సయ్యద్, శ్రీమతి ఆస్బర్న్ విచారణ వాయిదా వేయాలని విజ్ఞప్తి చేసారు. కానీ, లాభం లేకపోయింది. దహనం తర్వాత, ఆ తడి బట్టలతోనే నేను విచారణకు వెళ్ళక తప్పింది కాదు. విచారణకు నేను వెళ్ళగలిగాను. కానీ, తీర్పు ఆశ్రమానికి వ్యతిరేకండా ఇవ్వబడింది. ఆపై అధికారులకు మేము విజ్ఞప్తి చేసాం కానీ ఫలితం శూన్యమైంది. విషయాన్ని మేము కోర్టుకు తీసుకు వెళ్ళాం. కానీ, వెల్లూరు సబ్‌జడ్జిగారు, 1956 ఆగష్టు 30న ఆశ్రమం, రాష్ట్ర ప్రభుత్వ హిందూ ధర్మ సంబంధిత బోర్డువారి నిబంధనల ప్రకారం నడపబడాలని తీర్పు ఇచ్చింది. అక్కడ కూడ మేము ఓడిపోయాం.

మాకు వ్యతిరేకంగా ఈ తీర్పు ఇవ్వబడగానే, ఆశ్రమానికి బహుకాలంగా సేవలందిస్తున్న పెద్ద ప్లీడరు గంగాధరశాస్త్రిగారికి మిన్ను విరిగి మీద పడినట్లయింది. నాతోపాటు కోర్టులో వున్న మా 19 సంవత్సరాల కుమారుడు గణేశన్ దుఃఖం ఆపుకోలేకపోయాడు. వెల్లూరు రైల్వే స్టేషన్‌లో, మేము రైలుకోసం వేచి వున్నపుడు ప్లీడరు గారు బాధపడుతూనే వున్నారు. "మనది ఇంత గట్టి కేసే! న్యాయం మన పక్కన వుంది. మనం అసలు ఎలా ఓడిపోయాం? ఆశ్రమ యాజమాన్యాన్ని ప్రభుత్వం తీసుకుంటే ఎంత బాధాకరంగా వుంటుంది?" చిన్న వయస్కుడైన గణేశన్‌కు పరిస్థితులెంత విషమంగా వున్నాయో అపుడు కొద్దికొద్దిగా అర్థమయ్యాయి. అతని దుఃఖం కట్టలు దాటింది. ఎంతో బాధలో వున్నా నా మనస్సు దిటవు చేసుకుని గణేశన్‌ను కౌగలించుకొని, అతనిని సముదాయించడానికి ప్రయత్నించాను, "ఎందుకు నిరాశ పడతావు నాయనా? మిన్ను విరిగి మనమీద పడలేదు కదా! మనం ఒక కేసు ఓడిపోయాం అంతే కదా! దానికి ఇంత నిస్పృహ చెందటం ఎందుకు? ఆశ్రమ యాజమాన్యం ప్రభుత్వ చేతులలోకి వెళుతుంది. అయితే ఏం? భగవాన్ సమాధి దగ్గర పూజ చేయగలిగిన మన హక్కు, అధికారం మనకు శ్రీభగవాన్ వీలునామా ద్వారా మనకు లభించింది. అది ఎవరూ మన దగ్గర నుండి లాక్కోలేరు. అది పెదనాన్న సమాధి. మనం ఆయన వారసులం. మీ అమ్మ మనకు రోజూ వండి పెడుతుంది. అదే మనం ప్రతీరోజూ శ్రీభగవాన్ సమాధి వద్దకు అర్చనా పద్ధతిలో తీసుకువెళదాం. ఆయనకు సమర్పించిన తర్వాత మనందరం ప్రసాదంలాగ భుజిద్దాం. ఆ విధంగా మనం శ్రీభగవాన్ వీలునామాలో వున్న ఆదేశాన్ని పూర్తిగా పాటించిన వాళ్ళమవుదాం." నా ధైర్యాన్ని చూసి



గణేశన్ నిర్ఘాంతపోయాడు. తలెత్తి నావైపు చూసి కళ్ళ నీళ్ళు తుడుచుకున్నాడు.

చిన్న కోర్టు ఉత్తర్వును రద్దు చేయాలని మద్రాసు హైకోర్టును ఆశ్రయించాము. కోర్టు తీర్పుకోసం వేచి వుండకుండా సాంఘిక కార్యకర్త అంబుజమ్మాళ్‌గారి సహాయంతో నేను మద్రాసు ముఖ్యమంత్రి శ్రీకామరాజ్ నాడార్‌ను ఆశ్రయించాను.

ప్రస్తుతానికి అయినా, ఆశ్రమ యాజమాన్యాన్ని దేవాదాయ శాఖ చేజిక్కించుకోకుండా ఆపుదామనేది నా ప్రయత్నం. ముఖ్యమంత్రిగారు నేను చెప్పినదంతా చాలా ఓపిగ్గా విన్నారు. చేయగలిగిన సహాయం చేస్తానని వాగ్దానం చేసారు. అంతేగాక ఇంకేమైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకు రమ్మని ఎంతో దయతో సలహా ఇచ్చారు.

## 28. పరిష్కారం

మద్రాస్ ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతున్నపుడు, న్యాయమూర్తి శ్రీ ఎమ్. అనంతనారాయణన్ (ఐ.సి.ఎస్) గారు మా వకీలు శ్రీ టి.ఎమ్. కృష్ణస్వామిగారిని ఇలా ప్రశ్నించారు. "ఆశ్రమం అంతర్జాతీయ స్థాయిలో ఆధ్యాత్మిక కేంద్రమయ్యే అవకాశం వున్నందున దానిని ఒక 'పబ్లిక్ రెలిజియస్ ట్రస్ట్'గా ఎందుకు చేయకూడదు?" వకీలుగారు ఈ ప్రశ్నను నాకు వివరించారు. ఈ పరిష్కారాన్ని ఒప్పుకుంటే శాశ్వతంగా "హిందూ రెలిజియస్ బోర్డు" అధికారంలో నుంచి ఆశ్రమాన్ని కాపాడవచ్చును అని తెలియపరిచారు. ఆశ్రమ క్షేమం దృష్ట్యా నేను ఈ ప్రతిపాదనకు ఒప్పుకున్నాను. ఈ నా అంగీకారంతో ఉన్నత న్యాయస్థానం మా

విన్నపాన్ని ఆమోదించింది. మాతృభూతేశ్వరాలయం శ్రీరమణా శ్రమంలో భాగమేననీ, అందువలన న్యాయసూత్రాల ప్రకారం ఆలయాన్ని "హెచ్.ఆర్. మరియు సి.యు" యాజమాన్యం లోకి తీసుకురాకూడదనీ డిసెంబర్ 12, 1959న తీర్పు ఇచ్చింది. ఆశ్రమమూ, దానిలోని పూజా స్థలాలూ ఒక "పబ్లిక్ రెలిజియస్ ట్రస్ట్"గా రూపొంది, తగు నిబంధనలూ, పని చేయు పద్ధతులు నిర్ణయించుకోగలవనీ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

మద్రాసు ఉన్నత న్యాయస్థాన తీర్పును అనుసరించి, మద్రాసు ప్రభుత్వ ముఖ్య సచివాలయంలో చర్చల నిమిత్తం ఒక సభను నిర్వహించారు. మంత్రివర్యులు శ్రీ ఎం. భక్తవత్సలంగారు సభకు అధ్యక్షత వహించారు. న్యాయస్థాన తీర్పును అనుసరించి తీసుకోవలసిన కార్యాచరణ సూత్రాలను రూపొందించారు. ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి, ఆదాయ శాఖ కార్యదర్శి, ప్రభుత్వ ముఖ్య న్యాయవాది, నేనూ సభలో పాల్గొన్నాము. ఈ ప్రాతిపదిక మేరకు ప్రభుత్వం, వెల్లూరు సబ్‌జడ్జి న్యాయస్థానంలో ఒక అర్జీ దాఖలు చేసింది. ఎవరినుండీ దానికి అభ్యంతరం లేనందున, న్యాయస్థానం 1962 సెప్టెంబర్ 29న ప్రభుత్వ ప్రతిపాదన న్యాయ సమ్మతమేనని తీర్పు ఇచ్చింది.

ప్రతిపాదన ముఖ్యాంశాలు ఇలా వున్నాయి:

"ఆశ్రమానికి చెందిన స్థిరచరాస్తులకు ఐదుగురు సభ్యులతో రూపొందించిన ఒక ట్రస్ట్ యాజమాన్యం వహిస్తుంది. శ్రీ భగవాన్ వీలునామా అనుసరించి, వంశక్రమంగా వచ్చు వారసుడు ఆశ్రమ 'బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్'కు అధ్యక్షుడుగా వ్యవహరిస్తాడు. మిగిలిన



నలుగురు ట్రస్టీలను ప్రభుత్వం నియమిస్తుంది. వారి కాలపరిమితి మూడు సంవత్సరాలు వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరిని ఆశ్రమాధ్యక్షుడితో సంప్రదించి నియమిస్తుంది. మిగిలిన ఇద్దరిని ఆశ్రమాధ్యక్షుడితో సంప్రదించి నియమిస్తుంది. మిగిలిన ఇద్దరినీ ప్రభుత్వం అనుమతి తీసుకొని ఆశ్రమాధ్యక్షులు నియమిస్తారు.

ఈ ఏర్పాటు ప్రకారం, 1973 నవంబరు 30 వరకూ ఎవ్వరి అభ్యంతరం లేకుండా, 'బోర్డు ఆఫ్ ట్రస్టీస్' చాలా సంతృప్తికరంగా తన విధిలను నిర్వహించింది. అయితే, 1985 నవంబరులోనే నేను సూచనలు ఇచ్చినాగానీ 1985 డిసెంబర్ 1వ తారీఖు నుండీ ఇప్పటి వరకూ (1994) ప్రభుత్వం ఎవ్వరినీ ట్రస్టీగా నియమించలేదు.

కావున, అధికార వారసత్వంగా నియమింపబడిన ఆశ్రమాధ్య క్షుడుగా, భక్తుల సహకారంతోనూ, శ్రేయోభిలాషుల సహాయంతోనూ, ఆశ్రమానికి చెందిన అన్ని తరగతుల ఉద్యోగస్థుల హృదయపూర్వక తోడ్పాటుతోను ఆశ్రమ యాజమాన్యం నిర్వహిస్తూ వస్తున్నాను. పూజా కార్యక్రమాలూ, ఇతర భక్తిసంబంధమైన విశేషాలూ, యధావిధిగా జరిగి పోతున్నాయి. ఆశ్రమానికి సంబంధించిన జమా ఖర్చులు, ట్రస్టు నిబంధనలను అనుసరించి, సకాలంలో ప్రభుత్వానికి పంపి తగు రసీదులు తీసుకుంటున్నారు.

## 29. "మౌంటెన్ పాత్"

మా రెండవ అబ్బాయి గణేశన్, 1960లో ఎమ్.ఎ. (ఫిలాసఫీ) చదువు ముగిసిన తర్వాత, బొంబాయిలో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పేపర్‌లో కొంతకాలం సహాయ సంపాదకుడుగా పనిచేసాడు. నాకు

ఆశ్రమం పనులలో సహాయంగా వుండటానికి తిరువణ్ణామలై రమ్మని కబురు పంపగా, ఉద్యోగం మాని వచ్చేసాడు. వేదాంత శాస్త్ర ఆచార్యులుగా, రచయితగా ప్రసిద్ధికెక్కిన శ్రీ టి.ఎమ్.పి. మహదేవన్ గారికి గణేశన్ చాలా సన్నిహితుడుగా మెలగటం కారణంగా గణేశన్ మనసు, ఆలోచనలు క్రమంగా వేదాంతపరంగా మలుపు తిరగటం వల్ల అతను కూడా చాలా సంతోషంగా ఆశ్రమానికి వచ్చేసాడు. ఒకవైపు శ్రీభగవాన్ భక్తులకూ, ఆధ్యాత్మిక ధోరణి వున్న ముముక్షువులకూ ఉపయుక్తంగా వుండటానికీ, ఇంకొకవైపు ప్రపంచ వ్యాప్తంగా వున్న శ్రీభగవాన్ భక్తులకూ ఆశ్రమానికి సంధానకర్తగా వుండటానికీ ఒక ఆశ్రమ ప్రచురణ వుండటం అవసరమని గణేశన్ భావించాడు.

అతని ఆలోచనలకు అనుగుణంగా ఆశ్రమం తరఫున ఒక పత్రికను ప్రచురించమని చాలామంది భక్తులు గణేశన్‌ను ప్రోత్స హించారు. ఆ రోజులలో ఆశ్రమానికి చాలా అవసరమైన నిధులను, పత్రికలో ప్రకటనలద్వారా ప్రోగు చేయవచ్చును అనీ కూడా గణేశన్ భావించాడు. ఆశ్రమ త్రైమాసిక పత్రిక 'ది మౌంటెన్ పాత్' మొదటి ప్రతి 1964 జనవరిలో వెలువడింది. మొదలు పెట్టిన కొన్ని సంవత్సరాల తర్వాత ప్రకటనలను స్వీకరించడం ఆపివేయబడింది.

'ది మౌంటెన్ పాత్' మొదటి సంపాదకుడుగా ఆంగ్లదేశానికి చెందిన శ్రీభగవాన్ భక్తుడు ఆర్థర్ ఆస్బర్న్ వ్యవహరించాడు. శ్రీభగవాన్ బోధించిన ఆత్మవిచార మార్గాన్ని చక్కగా ఎంతో నిష్ఠతో అనుసరించి సాధన చేసే ఆస్బర్న్, ఆయన సతీమణి లూసియా ఆస్బర్న్ వారి పిల్లలు ఆశ్రమంలో స్థిరపడిపోయారు. ఆస్బర్న్



ఆశ్రమానికి 1945లో వచ్చారు. వారి కుటుంబ సభ్యులు అంతకు ముందే కొన్ని సంవత్సరాల క్రితం ఆశ్రమానికి వచ్చేసారు. 1970లో వారు కాలం చేసేంతవరకూ ఆస్బర్న్‌గారే సంపాదకుడు. మొదటి నుండీ గణేశన్ యాజమాన్య సంపాదకుడిగా వ్యవహరిస్తూ వచ్చాడు. ఆస్బర్న్‌గారు చనిపోయిన తర్వాత వారి సతీమణి సంపాదకత్వ బాధ్యత స్వీకరించారు. తదుపరి, సంస్కృత ఇంగ్లీష్ భాషలలో పండితులూ, ఆత్మవిచారణా మార్గంలో నిష్ణాతులూ అయిన శ్రీవిశ్వనాథస్వామి 1974లో సంపాదకత్వ బాధ్యతలు స్వీకరించి, 1979లో వారు దేహం చాలించేవరకు సంపాదకులుగా కొనసాగారు. ఆ తర్వాత శ్రీ కె.కె. నంబియార్‌గారు ఈ బాధ్యతను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఈయన తర్వాత డేవిడ్ గాడ్‌మన్ సంపాదకులు అయ్యారు. శ్రీభగవాన్‌కు గొప్ప భక్తులు జీవితాంతం గాంధీగారి సిద్ధాంతాలను పాటిస్తూ కాలం గడిపిన ప్రొ.కె.స్వామి నాథన్‌గారు ఎంతో దయతో "మౌంటెన్ పాత్" ముఖ్య సంపాదక బాధ్యతలు స్వీకరించారు. వారు 'మహాత్మా గాంధీ సంపూర్ణ కార్యక్రమాలు' అనే బృహత్ గ్రంథమాలకు ఢిల్లీలో ముఖ్య సంపాదకులుగా వ్యవహరించి, విశ్వవిఖ్యాతి గాంచిన మహాను భావులు. పత్రిక సంపాదకులుగా బాధ్యతలు స్వీకరించే ముందు, ఆ తర్వాత కూడా ఎన్నో సంచికలను వారు రూపొందించారు. మొదట 1000 కాపీలతో ప్రారంభింపబడిన ఈ పత్రిక, ఇపుడు బాగా అభివృద్ధి చెంది విస్తృత ప్రచారం సాధించుకున్నది. యాజమాన్య సంపాదకుడుగా మొదలు పెట్టిన గణేశన్ ఇపుడు సమర్థవంతమైన సంపాదకుడుగా పని చేస్తున్నాడు. (సశేషం)

# వ్యర్థ ప్రేలాపన

('మౌంటెన్‌పాత్', సంపుటి 55, సంచిక-2 (ఏప్రిల్-జూన్, 2018)లో ''గాసిప్'' అన్న శీర్షికతో ప్రచురించబడిన సంపాదకీయం నుండి ఎన్నుకొనబడిన భాగాలను అనుసరించి చేసిన స్వేచ్ఛానువాదం)

- అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## యాంత్రికత ముంచెత్తుతోంది

మనం ఆలోచించే విషయాలు, చూచిన సంగతులు, అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని అనుకోవడం సహజమే. మానవుడు విషయాలను తెలుసుకొనే ప్రక్రియలో అది కీలకమైనది. ఇతరులతో ఏ సంగతిని పంచుకొనకపోతే, గతంలో ఎప్పుడో క్రొత్తగా ఆవిష్కరించబడిన విషయాలను ప్రతి తరంలోను మళ్లీ కనుగొన వలసి వస్తుంది. అలాంటప్పుడు ఏ చరిత్ర, సంస్కృతి, లేదా సుస్థిరమూ, సురక్షితమైన సమాజం, ఇవేవీ ఆకళింపు అయ్యే అవకాశం వుండదు. అసలు సమాచార మార్పిడి లేకుంటే మన ఉనికే అసాధ్యం. విషయజ్ఞాన విస్తరణను అడ్డుకొనే సమాజం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. రక్తం లాగా, జ్ఞానం కూడ ఆరోగ్యకరమైన సమాజానికి అవసరం.

కాని, ఇంటర్నెట్ పుణ్యమా అని మన సామాజిక వ్యవస్థ ఎన్నో వ్యతిరేక సవాళ్ళను ఎదుర్కొనవలసి వస్తోంది. చాలామందికి దాని వాడకం జీవితంలో ఒక ముఖ్య భాగంగా మారింది. సమాచారం, ఎక్కడో జరిగిన విషయాలు, అభిప్రాయాలు ఉప్పెనలాగ మన



ముందుకు వస్తున్నాయి. మన దృష్టిలోనికి రావడానికి, ఆకర్షించి చెడు త్రోవ పట్టించడానికి, ఈ విషయ పరంపర నిరంతరం ప్రయత్నిస్తోంది. మనం కొంత విచక్షణను ప్రదర్శిస్తే తప్ప ఈ రొదలో కూరుకుపోతాము. ప్రపంచం మొత్తం మన చేతి వేళ్ళ చివర్లకు కుదించబడినప్పటికీ, మనం ఉపయోగించే ఈ కుతంత్రాల యాంత్రికత మనల్ని ఏకాంతానికి త్రొక్కి పెడుతోంది. ఎంతమంది జనం, ముఖ్యంగా యువత, ఒక మూడంగుళాల తెరలో ఇరికించ బడిన ప్రపంచంలోనే పూర్తిగా మమేకమై పోవడం మనం గమనించడం లేదు? సూటిగా ఒకరితో ఒకరు సమాచారాన్ని పంచు కొనడం కంటే మధ్య ఒక యంత్రాన్ని మధ్యవర్తిగా పెట్టుకొనేందుకే ఈ రోజుల్లో మొగ్గు చూపుతున్నారు. పురోగతి చెందిందను కొంటున్న ఈ ప్రపంచాన్ని ఒంటరితనం ఒక వ్యాధిగా పీడిస్తోంది.

ప్రగతి సాధించడానికి బదులు మనలో కనిపిస్తున్న ఈ తిరోగతిని మనం ఎలాగ అరికట్టగలం? ఒక వైపు సమాచారాన్ని స్వాగతిస్తూనే మరొకవైపు తెలివిగా అనవసరమూ, అసందర్భమూ అయినా ఆకర్షణీయమైన విషయాలకూ, ఆరోగ్యకరము, నిరపాయమూ అనువుగా వున్న సమాచారానికీ, మధ్య తేడాను తెలుసుకోవడం ఎలాగన్నది సమస్య.

## పనికిమాలిన వార్తల ప్రభావం

ఏదైనా విషయాన్ని వెలిబుచ్చడానికి ముందు మనం చేసే ప్రతి దానికి ఎంతో ప్రభావం వుంటుందని గుర్తించాలి. మనం ఏది

చెప్పినా అది మన చైతన్యాన్ని ప్రతిఫలిస్తుంది. ‘‘రెండు తోడేళ్ళ కథ’’గా భారతజాతి అమెరికన్ వర్గాలలో నీతి కథ ఒకటి ప్రచారంలో వుంది. దానికి భారతీయ సంప్రదాయ మూలమున్నట్లు భావిస్తారు. అది ఒక రూపాలంకార దృష్టాంతం. ‘‘నా లోపలి రెండు తోడేళ్ళు వున్నాయి. ఒకటి నీచమైనది, ఒకటి సద్భావం కలిగి వుండేది. అవి రెండూ ఎప్పుడూ తగవులాడుతూనే వుంటాయి. దేనిని ఎక్కువగా నేను పోషిస్తానో దానిదే పై చేయి అవుతుంది. అంటే చెడు విషయానికి ప్రోత్సాహం ఇవ్వకూడదని అర్థం.

మన వ్యక్తిగత జీవితాలలో మనం చాలా సమయాలలో పనికి రాని ముచ్చట్లను చెప్పడానికి పురిగొల్పబడతాం. ప్రపంచ స్థాయిలో తప్పుడు వార్తల ప్రచారం చేయడానికి, వాటిని నమ్మడానికి ఎంతో మంది లోబడిపోయినట్లే మనం కూడ అదే పనిగా పెట్టుకొని వార్తలను ఉద్దేశపూర్వకంగా అసత్యాలను చేర్చి చిలవలు పలవలుగా అల్లి, ప్రచారం చేయగల అవకాశం వుంది. మనం ఎంతో అణకువగా, వినమ్రులుగా వున్నామని గొప్పగా భావిస్తున్న ప్పటికీ మనం చేసే తప్పుడు వార్తల ప్రచారం మన అసలు సత్ప్రవర్తనకు కొలబద్దగా పనిచేస్తుంది. అలాంటి వార్తల మధ్యకు ఎలా లాగబడతామో గమనిస్తే తప్ప యథార్థం అర్థం కాదు. అతి నీచమైన చౌకబారు వార్తను కూడ నమ్మి, ఇతరులకు తెలుపుతూ, మనకు ఇష్టులు కాని వారు బాధపడడం చూసి గుప్తంగా ఆనందిస్తాం.



అలా ప్రచారమయ్యే వ్యర్థ ప్రేలాపనలు మన నమ్మకాలను, పక్షపాత అభిప్రాయాలను బలపరుస్తాయి. మనం కూడ అలాంటి వాళ్ళు కానప్పటికి, ఒక అబద్ధపు సంతృప్తిని మనలో పెంపొందిస్తాయి. ఏమైనప్పటికీ మనందరమూ గాలివార్తలకు లోనయ్యే వాళ్ళమే. అది కేవలం అన్యాపదేశం కావచ్చు. పొరబాటైన తీర్పు కావచ్చు, కొంత మేర అజ్ఞానపు ఫలితం కావచ్చు. ఏమైనప్పటికి అది మౌలికంగా అసలైన నిజం అయి వుండదు. ఇంటర్నెట్‌లో ఎక్కువగా లభించే సమాచారం లాగ అది అసత్యమూ, హానికరమూ అయి వుండవచ్చు. తప్పుదోవ పట్టిస్తుంది, మనల్ని చౌకబారు చేస్తుంది కూడ.

అలాంటప్పుడు మనం ఎందుకు ఆ అసత్యమైన వాటిని తెలుసుకొని ఆనందిస్తాము? ఒకటి, స్వభావ సిద్ధంగా కొంత మేరకు అయినా సరే, వార్తల పట్ల ఉత్సుకత కలిగి వుంటాం. అది మనకు సంబంధించినది కాదు, ఇతరుల విషయం. మనం అలాంటి దోషాలను చేయమన్న నమ్మకం. ఏ కొద్దిమందో తప్ప ఈ దురాచారానికి లోనైన వాళ్ళమే. హానికరమైన సమాచారం విషయంలో మనం పాలు పంచుకొనకుండ దూరంగా వుండడానికి ప్రయత్నిస్తూనే వుంటాం. మొత్తం మీద చివరకు ఎవరో ఒకరు బలి అవుతూనే వుంటారు. అది మిగితా వాళ్ళకు అనుకూలంగా వుంటుంది.

## 'గాలి' కబుర్లు

మామూలుగా 'గాలి కబుర్లు' అనే ఈ వ్యవహారం గురించి ఒక కథ ఇటలీలో ప్రచారంలో వుంది. అక్కడ ఒక చిన్న ఊరిలో నివసిస్తున్న ఆంటోనియో అనే రైతు సాధువు. చర్చికి వెళ్ళేవాడు. ఇతరులకు సహాయపడే వాడు కూడ. కాని అతనికి ఒక దుర్గుణం వుండేది. ఆపులేనంతగా వృధా కబుర్లు చెప్పే అలవాటు. తప్పు చేస్తున్నానని తెలిసినప్పటికీ, ఈ దురలవాటును మానుకోలేకపోయే వాడు. తాను చేస్తున్న ఇతర మంచి పనుల దృష్ట్యా ఆ 'చిన్న' పొరబాటు ఫరవాలేదనుకొనే రకం. కాని ఆదివారాలు చర్చికి వెళ్ళినప్పుడు మాత్రం ఫాదర్ దగ్గర తాను చేసిన పాపాన్ని క్షమించ మని ప్రార్థించేవాడు. ప్రతిసారి ఫాదర్ అతని పశ్చాత్తాపాన్ని గమనిస్తూ ఏదో ప్రార్థన చేయమని చెప్పి పంపేవాడు.

ఎప్పటి మాదిరి ఒకరోజు ఆంటోనియో తన పాపాన్ని క్షమించ మని ఫాదర్‌ను కోరాడు. కాని ఆ వేళ మామూలుగా కాకుండ ఆయన ఆంటోనియోకు ఒక పనిని అప్పజెప్పాడు. ఒక బుట్ట నిండ పక్షి ఈకలను నింపమన్నాడు. అప్పుడు తన ఇంటినుండి దూర ప్రదేశం దాకా నడుస్తూ వెళ్ళి, దారి పొడుగున ఈకలను బయట పడేయమన్నాడు. అతను అలాగ చేస్తున్న సమయం మధ్యలో తాను తన స్నేహితులతో కలిసి ముచ్చట్లు చెప్పుకొనే వేళ దాటిందని, ఆ పనిని అంతటితో ఆపి, వెళ్ళాడు. అక్కడ తాను కొండమీద చూసిన ఎవరో వ్యక్తికి సంబంధించి ఏవో కల్పించి చెప్పాడు.



ఆ పై వారం కలిసినప్పుడు ఫాదర్‌తో తన తప్పును క్షమించమని కోరాడు. ఏమని అడిగితే, పెద్ద తప్పేమీ కాదు. నేను చెప్పిన మాటలు 'గాలిలో' కలిసిపోయాయన్నాడు. ఎవరికీ హాని కలిగించవన్నాడు. ఫాదర్ అయితే మొన్న తాను పారేసిన ఈకలను అన్నింటిని ఏరి తీసుకు రమ్మన్నాడు. అప్పుడు గాని ఆంటోనియోకు తాను అప్పటిదాకా చేస్తున్నది ఎంత అపచారమో తెలియరాలేదు.

## నోరు జారితే అంతే

నోరు దాటిన మాటలను వెనక్కి తీసుకొనడం అసాధ్యం. దురదృష్టవశాత్తు, ఏదో ఆసక్తి కలిగించే 'వార్త'ను తామే చెప్పగలుగు తున్నామన్న ఉత్సాహంలో ఇతరులకు ఎంత హాని కలిగిస్తున్నామన్న సంగతి స్పృహలోకి రాదు. ఇది కూడ దొంగతనం లాంటి తప్పుడు పనే, ఇంకా తీవ్రమైనది కూడ. దొంగిలించడం కంటే అవతలి వారి పేరు, ప్రతిష్ఠలను దెబ్బతీయడం ఇంకా ఘోరమైన పాపం.

భగవాన్ ఎప్పుడూ ఎవరి గురించి, వాళ్ళు మంచి వాళ్ళు కాకపోయినా సరే, వారిలో ఏ కొద్దిపాటి మంచి గుణాన్ని అయినా ఎత్తి చూపి మెచ్చుకొనేవారు గాని చెడుగా అనేవారు కాదు. మనం ఇంకొకరికి ఆ రకమైన హాని కలిగిస్తే, దాని వల్ల మనకూ అలాంటి ఇబ్బంది కలుగుతుంది. సంగతి పూర్తిగా తెలియకుండ మరొకరి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే, మనలో అపనమ్మకం ఏర్పడుతుంది. నిరాధారమైన అనుమానం, తత్తరబాటును, అజ్ఞానాన్ని రేకెత్తిస్తుంది. అలాంటి మనస్తత్వం వున్న వాళ్ళు గాలి వార్తకూ యథార్థానికీ మధ్య తేడాను కనుక్కోలేరు. ఎందుకంటే వాళ్ళకు విచక్షణా జ్ఞానం

లోపిస్తుంది. మనం ప్రచారం చేసేది నిజమా, కాదా అని తెలుసు కునేందుకు పరీక్ష ఒకటే. ఆ మాటను ఆ వ్యక్తికి సూటిగా చెప్పగలమా లేదా అని విచారించడం. అలా చెప్పలలేమనిపిస్తే, దానిని ప్రస్తావించడం, ప్రచారం చేయడం మానుకోవాలి.

### సాధనకు ఏకాగ్రత ముఖ్యం

అసలు ఈ విషయాన్ని ఇంత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆధ్యాత్మిక అన్వేషణలో వున్న సాధకులు తమ ఆలోచన, ధ్యాసలన్నింటిని ఎంచుకున్న లక్ష్యంపై మాత్రమే కేంద్రీకరించాలి. అంటే, ఏది ముఖ్యమో దానికి తోడయ్యే విషయాలను తప్ప, అనవసరమైన వాటిని ఏ మాత్రమూ పట్టించు కోరాదు. లక్ష్యం పై ఏకైక ధ్యానాన్ని ఉంచాలి. మహాభారతంలో ఒక ఉదంతం మనకు తెలిసినదే. విలువిద్యా కోవిదుడు ద్రోణాచార్యుని దగ్గర పాండవ, కౌరవ యువరాజులు, ఇతర శిష్యులు విలువిద్యను అభ్యసిస్తుండేవారు. లక్ష్యసాధనకు ఏకాగ్రత, గురితప్పని అభ్యాసంలో ఒక పరీక్ష పెట్టారు. ఒక చెట్టు చివరి బొమ్మ పక్షిని ఒకే ప్రయత్నంలో నేలగూల్చాలని షరతు విధించారు. అర్జునుడు తప్ప, ధర్మరాజు, దుర్యోధనుడు మొదలుకొని అందరూ బాణం ఎక్కిపెట్టినప్పుడు తమకు ఆ పక్షితో సహా చెట్టు, గురువు, ఇతర శిష్యులు కనిపిస్తున్నారన్నారు, అనర్హులయ్యారు. అర్జునుడు మాత్రం ఆ పక్షి తప్ప మరేమీ కనిపించడం లేదన్నాడు. గురిచూసి పక్షి తలను త్రుంచాడు. గురువు మెప్పును పొందాడు. ఏ లక్ష్యాన్ని సాధించాలన్నప్పటికీ ఇది వర్తిస్తుంది. ఏకాగ్రత కీలకమైనది.



అసత్య ప్రచారమనే ఈ దురలవాటు ఎలాంటి తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుందో, తెలుస్తోంది కదా! ఇతర అమాయకుల ప్రతిష్ఠను, సత్ప్రవర్తనను అకారణంగా దూషించి కొన్ని సందర్భాలలో శాశ్వతమైన హానిని కలిగిస్తుంది. ఆధ్యాత్మిక సాధన బాటలో పయనిస్తున్న సాధకులను ఇది ప్రక్కదారి పట్టిస్తుంది. అప్పటికే స్వంత విషయాలతో సతమతమౌతున్న మనసులో అనేకానేకంగా బాహ్యము, అసంగతమూ అయిన పనికి రాని పరాయి సంగతులు మనసును తబ్బిబ్బు చేస్తాయి. ఇక సాధనకు అత్యవసరమైన ఏకాగ్రత, ఆధ్యాత్మిక లక్ష్యంపై కేంద్రీకరించడానికి కావలసిన వాతావరణం ఏర్పడే అవకాశం ఎక్కడుంటుంది? ఆలోచించండి.

## శ్రీరమణ మహర్షి సూక్తులు

కమలాకర వేంకట రావు

### ఆత్మాన్వేషణ

సాధనలో ఏ దివ్యనాదాలు నీవు విన్నా, ఏ దివ్య దర్శనాలు నీవు చూచినా, వాటిని వినేవాడూ చూచేవాడూ ఒకడుండాలి అతడే నీలో ఉన్న 'నేను'. 'నే నెవరిని?' అని విచారణ ద్వారా ఆ 'నేను'ను అన్వేషిస్తే, విషయాలూ విషయి ఒకటై పోతాయి ఆ పైన ఇక అన్వేషణ లేదు. అంతవరకూ ఆలోచనలు పుట్టుతూనే ఉంటాయి. విషయాలు గోచరిస్తూ మాయమవుతూనే ఉంటాయి. ఏమి

జరిగింది. ఏమి జరగబోతుంది అనే ప్రశ్నలు నీకు తప్పవు. విషయి తెలియబడితే విషయాలు విషయిలో లీనమైపోతాయి.

**ఆత్మోపలబ్ధి**

ఆత్మవస్తువు కొత్తగా సంపాదించుకొనేది కాదు, ఇది వరకే అది సిద్ధమై ఉన్నది. నాకు తెలియలేదనుకోడమే పోవాలి. చిత్తవృత్తులు నశిస్తే ఆత్మ దానంతటదే ప్రకాశిస్తుంది. అనాత్మ యందు ఆత్మభావం మూలంగానే చిత్త వృత్తులుదయిస్తున్నాయి. అనాత్మ అదృశ్యమైనప్పుడు మిగిలేది ఆత్మయే.

జనులు ప్రపంచాన్ని చూస్తూ వుంటారు. చూడడమన్నప్పుడు చూచేవాడు, చూడబడేది ఉండి తీరాలి. చూడబడే విషయాలు చూచేవానికి పరాయివి. చూచేవాడు ఆత్మయే అయినందు వల్ల అత్యంత సన్నిహితుడు. కాని, జనులు తమ యందలి చూచే వానిని తెలుసుకోడానికి ప్రయత్నించక చూడబడే దానివెంట పరుగు లెత్తుతూ వుంటారు. మనస్సు విస్తృతమైన కొద్దీ ఆత్మకు దూరమై ఆత్మోపలబ్ధిని దుస్సాధ్యం చేస్తుంది. చూచేవానిని ప్రత్యక్షం చేసుకొనే వాడు ఆత్మోపలబ్ధిని పొందుతాడు.

**ఆధ్యాత్మిక సంఘటనలు**

ఆధ్యాత్మిక విషయాలు హేతువాదానికి అతీతమైనవి. కౌరవ సభలో ద్రౌపదికి చీరలు అక్షయం కావడం అటువంటి సంఘటనే. ద్రౌపది సర్వసమర్పణం చేసుకొన్న మీదట అది జరిగింది. దాని కీలకమంతా సర్వసమర్పణలో ఉన్నది.



**ఆనందప్రాప్తి**

ఆనందం నీలో ఉన్నది గాని బయటి వస్తువుల్లో లేదు. గాఢ సుషుప్తిలో శరీరస్మృతి కూడా లేకున్నప్పుడే, నీకు అమిత సుఖం ఉంటున్నది. ఆ సుఖాన్నే నీవు గాఢంగా వాంఛిస్తూ ఉంటావు. అంతులేని ఆనందసాగరంలో నీవు ఓలలాడాలంటే, నీ ఆత్మను నీవు తెలుసుకోవాలి.

**ఆభాసజ్ఞానం - సత్యజ్ఞానం**

మనస్సు కల్పించిన వైచిత్ర్యమంతా నీకు తెలియబడుతున్న దంటే ఒక వెలుగు దాని నంతనూ ప్రకాశింప జేస్తున్నదని నీ వంగీకరించి తీరాలి. ఈ భావసముదాయం గాఢ నిద్రలో అంతర్ధానమై మెలకువలో తిరిగి తల యెత్తుతున్నది. కనుక యీ వెలుగు అనిత్యమని చెప్పాలి. దీనికి ఆద్యంతము లున్నాయి. స్వతంత్ర సత్తా లేదు. అందుచే నిది ఆభాస జ్ఞానం. అహంస్ఫురణ ఒక్కటే నిత్యం, అవిచ్ఛిన్నం. ఇది హృదయ స్థానంలో స్ఫురిస్తూ ఉంటుంది. నిద్ర నుంచి మేల్కొన్నప్పుడది మెదడుపై ప్రతిఫలించి అటు పిమ్మట శరీరమంతా వ్యాపిస్తుంది.

**ఆరతి, విభూతి, కుంకుమ**

జ్ఞానజ్యోతిలో మనస్సును దహించి వేయాలన్న దానికి సూచనయే కర్పూరహారతి. విభూతి శివతత్త్వానికి, కుంకుమ శక్తి తత్త్వానికి చిహ్నాలు. విభూతి పరాపర భేదాలనే రెండు రకాలు. మనం నొసట ధరించేది అపరావిభూతి, జ్ఞానజ్వాలచే సకల

వాసనలూ దగ్ధమైపోగా మిగిలేది పరావిభూతి.

**ఆవరణం**

ఆవరణ జీవుణ్ణి పూర్తిగా కప్పి వేయదు. తాను ఉన్నాననేది అతనికి తెలుసు. తాను ఎవరనేది మాత్రమే తెలియదు. అతడు ప్రపంచాన్ని చూస్తాడు. కాని, అది బ్రహ్మమేనని గ్రహించడు. అతనిది చీకట్లో వెలుతురు. అజ్ఞానంలో జ్ఞానం. సినిమా ప్రదర్శనలో హాలును మొదట చీకటిచేసి పిమ్మట కృతకమైన వెలుతురు ప్రవేశపెట్టి బొమ్మలు చూపిస్తారు. భేదజ్ఞానానికి ప్రతిబింబితమైన వెలుతురు అవసరం. నిద్ర అనే చీకటి, లేక అజ్ఞానంలో నిద్రించే వాడు కలలో దృశ్యాలు చూస్తాడు. అదేరీతిగా అజ్ఞానమనే చీకట్లోనే ప్రపంచ దృశ్యజ్ఞానం కలుగుతూ వున్నది.

**ఆవరణ విశేషాలు**

అజ్ఞానంలోంచి మేల్కొనడం నిద్రలో దుస్స్వప్నం లోంచి మేల్కొనడంతో పోల్చారు. చిత్తానికి ఆవరణం, విక్షేపం అనే రెండు దోషాలున్నాయి. వీటిలో ఆవరణమే చెడ్డది. విక్షేపం చెడ్డది కాదు. నిద్రావరణం ఉన్నంతవరకూ దుస్స్వప్నం ఉంటుంది. మేల్కొనగానే ఆ ఆవరణం పోతుంది. ఇక భయం ఉండదు. విక్షేపం సుఖానికి ప్రతిబంధకం కాదు. ప్రపంచం వలన కలిగిన విక్షేపం తొలగించుకోడానికి గురుసన్నిధి, శాస్త్రాభ్యాసం, దైవారాధన మొదలైన ప్రవృత్తులను అవలంబిస్తే అది అజ్ఞానావరణలోంచి మేల్కొనడానికి దారి తీస్తుంది.



**అవృత్తత చక్షువు**

అవృత్త చక్షువనగా అంతర్ముఖమైన దృష్టి. అంటే కన్నును లోపలికి త్రిప్పడం కాదు. తన్ను తనంతట తాను ఏ రూపాన్ని చూడలేదు. దానిద్వారా చూచేవాడు వేరే ఉన్నాడు. ఇక్కడ చక్షువనేది ఆ చూచే వానికి వర్తించే మాట.

**ఆశ్చర్యాల్లో ఆశ్చర్యం**

ప్రతివారికీ తెలిసినది వారి ఆత్మయే. కాని, ఆశ్చర్యాల్లో కెల్ల ఆశ్చర్యమేమంటే, కానిది అవునని యెల్లరూ అనుకుంటూ ఉంటారు. ఆత్మకంటే భిన్నంగా ప్రపంచాన్ని చూస్తూ ఉంటారు. జ్ఞాత వున్నంత సేపే ప్రత్యక్ష జ్ఞానం. అనుమాన జ్ఞానం మొదలైన అన్ని రకాల జ్ఞానాలూ ఉంటాయి. జ్ఞాత అదృశ్యమైతే అతనితో పాటు అన్నీ అదృశ్యం కాక తప్పదు.

**'ఇదం' లేని 'అహం'**

నిద్రలో ఆత్మ శుద్ధ చైతన్యంగా ఉంటుంది. మెలకువ లోకి వచ్చే సంధి దశలో 'ఇదం' (ఇది) లేని 'అహం' (నేను)గా రూపొంది మెలకువలో 'ఇదం'తో కూడిన 'అహం'గా అభివ్యక్తమౌతుంది. 'అహం' ద్వారానే మానవుని అనుభవం కనుక, అతడు ఆ సంధి దశలోని 'అహం'ను అనుభూత మొనర్చుకోడానికి కృషి చెయ్యాలి. అది అనుభూతమైనప్పుడే అధిష్ఠానం అందుబాటై, లక్ష్యసిద్ధి సుగమమువుతుంది.

## Practising what we Preach

(Talk 17)

Dr.K.Subrahmanian

Everybody has some problem or the other. It may be considered a minor problem by others, but for the person who is experiencing it, the problem is major and very difficult to solve. When we are really depressed, for some reason or the other, we feel there is really no *sahaara* in this *samsara*. We ask, “there are millions of people in this world, but of all the people, why should this happen to me?” We can tell the person to ignore the problem, but he’ll find it difficult to do so. Despite the problems we all have, each one of us wants to continue living in this world. We don’t wish to die. Nobody says they would like to leave this world because of the suffering and sorrow.

Whatever problems we may have, whatever we may say, the fact is, we are all attached to life. We would like to live as long as we possibly can because in the midst of all the sorrow, there is a little bit of joy, and a little bit of pleasure. We forget our sorrows in those moments when we experience them. Vyasa narrates the following story in the *Mahabharata*.

A tiger was chasing a man. The man ran and soon came across a dry well. He started climbing down the well, and thought he had escaped the tiger. As he was slowly climbing down, he saw that at the bottom of the well, there was a huge cobra. He thought to himself, “I wanted to



escape from the tiger. Now there is a cobra at the bottom of the well!” He told himself, “It’s all right. I won’t go right to the bottom. I will stand at the side of the well.” He caught hold of some grass that was growing there for support. He thought, “I am lucky that there is some grass that I can hold on to.” Suddenly, he heard a noise. He found that a rat was trying to gnaw away at the root of the grass that he was holding on to. He then looked up, and complained loudly to the Lord, “O God! Is there no hope for me? There is a tiger above me and a cobra below me. I want to cling to this grass for support, but it’s being eaten by a rat. I might fall into the well at any moment. Why are you treating me like this?” As he was complaining loudly, with his mouth wide open, a drop of honey from a beehive close by fell on his tongue. The man thought, “How sweet this is!” For a moment, he forgot all his problems - the tiger, the snake and the rat. Vyasa says that this is what our life is all about. We are surrounded by dangers and problems of various kinds, but a little bit of honey, every now and then, makes us forget about them.

